


# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 8 | మే | 2024 | పేజీలు : 5


## బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 7, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం ఐడిఓసీ , పాల్వంచ కార్యాలయం లో శుక్రవారం రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాకు కేటాయించిన 344 బ్యాలెట్ యూనిట్లు కురాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రాండమైజేషన్ పూర్తి చేశామని ఆమె తెలిపారు. ఇల్లందు (111) నియోజకవర్గ కు 20, కొత్తగూడెం (117) నియోజకవర్గంకు 32 కంట్రోల్దం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ దారా ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎన్ఐసి సుశీల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ జనతా పార్టీ నుంచి నోముల రమేష్, బి. ఎస్. పి పార్టీ నుంచి జే ఆనందరావు, సిపిఎం పార్టీ నుంచి ఏ సత్యనారాయణ పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌కు... భారీ షాక్...!

**మున్సిపల్ వైస్ చైర్మన్, ఇరువురు కౌన్సిలర్లు**

**మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు కాంగ్రెస్ లో చేరిక**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి**

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ కు మరో షాక్ తగిలిందనే చెప్పొచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం మున్సిపల్ చైర్మన్ తో పాటుగా ముగ్గురు కౌన్సిలర్లు ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇలా ఒక్కొక్కరు గత అధికార, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో తాజా ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషాతో పాటు కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, గిన్నారపు రజితలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ళ మాధవరావు, మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలత, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావుతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల శ్యామ్, పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, బొల్లం సదేశ్ కుమార్, మరి కొంతమంది నేతలు చేరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన బిఆర్ఎస్ క్యాడర్ సైతం అంతర్మధనంలో పడినట్లు సమాచారం. కానీ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు పూర్తి స్థాయిలో ప్రచారం చేస్తున్న దాఖలాలాలు కనిపించడం లేదు. ఒకవేళ మహబూబాబాద్ పార్లమెంట్ లో అధికార పార్టీ అభ్యర్థినే గెలిపించే ఆనవాయితీ ఉండడంతో ఎలాగూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే ఆలోచనలో పడి ప్రచారానికి అంతలా ఆసక్తి చూపడం లేదా అనేది అర్థం కాని పరిస్థితి. అయినప్పటికీ మహబూబాబాద్ పార్లమెంటులో తామంటే తాము గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కానీ ఎవరికీ ఓటు వేసి గెలిపించాలో ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది. దీనికి తోడు గత అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత అధికార పార్టీలోకి చేరికలు మరింత బలాన్ని ఇస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరి కొంతమంది పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.





## అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, మే 7, ప్రజాజ్యోతి:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర, అంతర్ జిల్లా చెక్పోస్టులను మంగళవారం జిల్లా ఎస్పీ డా. రోహిత్ రాజు ఐపిఎస్ తనిఖీలు చేశారు. అక్రమంగా నగదు మద్యం మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్బంగా తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 04 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ చెక్ పోస్టుల ద్వారా మరియు జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,19,50,531/-ల రూపాయల నగదును, రూ. 16,37,324/- ల విలువ గల 2502 లీటర్ల మద్యాన్ని, రూ. 2,06,85,300/-విలువ గల 828 కేజీల గంజాయిని, 11,22,000/- రూపాయల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ. 3,53,95,155/- (మూడు కోట్ల యాభై మూడు లక్షల తొంబై ఐదువేలు) లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రోజు పెనగడప, దమ్మపేట మండలం మందలపల్లి, అల్లిపల్లి, అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం అశ్వారావుపేట నందు గల అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు ఏర్పాటుచేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూము వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 7, ప్రజాజ్యోతి:*



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ములకపల్లి మండలం వెళ్ళు మార్గం లో ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్టును జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేయగా అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా బిగించనందున వెంటనే సరి చేయవలసిందిగా ఆదేశించారు. ప్రతి వాహనమును తప్పనిసరిగా తనిఖీ చేయమని ఆదేశించినారు. మండల ప్రజా పరిషత్ స్కూల్ సుబ్బన్నపల్లి యందు ఉన్న పోలింగ్ కేంద్రాలను, జరుగుచున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి ఎలక్ట్రిసిటీ పనులు సరిగా లేనందు న ట్రైబల్ వెల్ఫేర్ ఏ ఈ ను మందలించడం జరిగింది. సత్వరమే నిబంధనలకు అనుసరించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ పాఠశాల జగన్నాథపురం నందు ఉన్న పోలింగ్ కేంద్రాలను, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో నీటి సౌకర్యం లేదని, టాయిలెట్ లందు నీరు రావడంలేదని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నత్తనడక సాగుతున్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఏఈపై ఆగ్రహించారు. ఎంపీడీవో ని పర్యవేక్షిస్తూ రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాత గంగారం గ్రామపంచాయతీ వాగొడ్డు గుంపు గుత్తికోయ ఆవాసము ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ఆవాసంలో 22 కుటుంబాలు, సుమారు 100 మంది నివసిస్తున్నారు. వారిని నీటి సౌకర్యము ఉందా అని అడగగా సోలార్ పంపు ద్వారా నీరు వస్తుందని తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్లలో గుత్తి కోయ ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. సీతారాంపురం గ్రామపంచాయతీ సుబ్బన్నపల్లి ఆవాసం నందు జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను (పాతూరు చెరువు) పూడిక తీత పనిని జిల్లా కలెక్టర్ గారు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి పనికి ఈరోజు 150 మంది వేతనదారులు హాజరైనారు. వారితో కలెక్టర్ రోజు వారి వేతనం 220/- వరకు అందుతున్నట్లు వేతనదారులు తెలిపారు. అందుకు శ్రీయుత జిల్లా కలెక్టర్ ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఐదు గంటలు పని చేయడానికి 300/- అందే విధంగా చూడమన్నారు. అదేవిధంగా 13/5/24న తప్పనిసరిగా వేతన దారులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారిచంద్రమౌళి, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నళిని, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, మలకపల్లి మండలం ఎంపీడీవో శ్రీమతి భారతి, మిషన్ భగీరథ ఏఈ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వదవాఖానకు 25 కుర్చీల అందజేత



*మణుగూరు రూరల్, మే 7, ప్రజాజ్యోతి:*

మణుగూరు మున్సిపాలిటీ శివలింగాపురం పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక దవఖానకు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కుర్చీలు అందించినట్లు చైర్మన్ గంట రాధా తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. గంట రాధా సేవలు మరింత విస్తరించాలని పేదలకు సాయం చేయడంలో ముందుండాలని వారి కోరారు గంట రాధ మాట్లాడుతూ ఆస్పత్రికి అనారోగ్యాలతో వచ్చే వారికి మరి తదితరులకు ఉపయోగపడతాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతు న్న వారికి ఆకలితో ఇబ్బంది పడుతున్న వారికి మా దానధర్మ ట్రస్ట్ అన్నివేళలా అండగా ఉంటుందని చైర్మన్ తెలిపారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించిన పెద్దలకు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీతంపేట పంచాయతీలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



*పినపాక, మే 7, ప్రజాజ్యోతి*

పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పినపాక మండలం సీతంపేట పంచాయతీలో మే 13వ తారీకున జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో 4వ వరుస క్రమంలో గల హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అమలు చేయుచున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీతంపేట పంచాయతీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలు, సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, మే 7, ప్రజా జ్యోతి:*



మండుతున్న ఎండల దృష్ట్యా ఓబి కంపెనీలలో కూడా పని వేళలు మార్చాలని కోరుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక సింగరేణి పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాసరావురికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇతర సమస్యలు కూడా పరిష్కరిం చాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు నాయకులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏరియా ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి బోళ్ళ కుమారస్వామి (ఐ ఎన్ టి యు సి) కొడిపల్లి శ్రీలత (హెచ్ఎంఎస్) మిడిదొడ్ల నాగేశ్వర రావు, ఏ మంగి లాల్, పావురాల లాలయ్య, సాధన పల్లి రవి (ఐ ఎఫ్ టి యు) తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల షిఫ్ట్ వేళల మార్పుపై యాజమాన్యం పునరాలోచన చేయాలి

**- టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాయకులు నాగెల్లి**

*మణుగూరు రూరల్, మే 7, ప్రజాజ్యోతి*



కార్మికుల ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడే సంస్థకు ఆయువు పట్టు కార్మికులు. విధి నిర్వహణలో కార్మిక ఆరోగ్యాన్ని పరిరక్షించి మెరుగైన ఆరోగ్యాన్ని అందించే పూర్తి బాధ్యత కూడా సింగరేణి యాజమాన్యం పైనే ఉంటుంది. సంస్థకు గుండెకాయ లాగ నిలచి సంస్థ పురోభివృద్ధి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులు ప్రస్తుతం భానుడి కిరణాల వేడికి తాళలేక విలవిలలాడుతూ సొమ్మసిల్లి పోతున్నారు. సంస్థ ప్రయోజనాలు కాపాడే విషయంలో వెనుకడుగు వేయకుండా సంస్థ పురోగతి ని కాపాడుతుతున్న కార్మికుల పని వేళల్లో మార్పు , పని గంటల కుదింపు పై యాజమాన్యం మరో మారు పునరాలోచన చేసి కార్మికులందరికీ ఆమోద యోగ్యమైన వేళలు అమలు చేసే విధంగా చొరవ చూపాలని మణుగూరు ఏరియా టిబిజికెయస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి ప్రకటనలో తెలిపారు. మంగళవారం జయశంకర్ టిబిజికెయస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమవేశంలో అయన మాట్లాడారు. గడచిన కాలంలో ఎన్నాడు లేనటువంటి భయంకర ఎండలను ఇప్పుడు చూస్తున్నామని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరెంజ్ జోన్ లుగా గుర్తించడం జరిగిందని, అందులో కోల్ బెల్ట్ ఏరియాలే అధిక ప్రాంతలు గా ఉన్న దృష్ట్యా యాజమాన్యం క్వారీలో అనేక రకాల సౌకర్యాలు కల్పించినప్పటికి భానుడి కిరణాల ముందు నిలవలేకపోతున్నాయని అయన తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత కు విఘాతం కలగకూడదనే భావంతో. యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం కోసం అగ్నిగుండాన్ని తలపిస్తున్న నిప్పుల కుంపటి క్వారిలోకి వెళ్లి శ్రమిస్తున్న కార్మికుల పై యాజమాన్యం మానవీయ కోణంలో దయ, ప్రేమ చూపించి షిఫ్ట్ వేళలో మార్పు తీసుకురావాలని అయన కోరారు. యాజమాన్యం కు కార్మికులు ఒక నేత్రం ఐతే మరో నేత్రం సంస్థకు చెందిన మిషనరీ అస్తులే అని ఈ రెండు కనులు కూడ నిప్పుల కొలిమికి విలవిల లాడుతున్నయని, యాజమాన్యం షిఫ్ట్ వేళలో మార్పు చేసినప్పటికీ కార్మికుల ఆరోగ్య శ్రేయస్సును కాపాడే విధంగా లేదని ఆయన తెలిపారు. టిబిజికెయస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న సమయంలో నేటి రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి యాజమాన్యంతో మాట్లాడి ఏ ఒక్క ఆందోళన లేకుండానే షిఫ్ట్ వేళల మార్పుతో పాటు పని గంటల తగ్గింపు సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . అనాడు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చొరవ వల్లనే ఉదయం పూట షిఫ్ట్ ఏడు గంటల నుంచి ఒంటి గంట వరకు రెండవ బదిలీ నాలుగు గంటల నుంచి 11 గంటల వరకు యాజమాన్యం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేల్లి, పాండు రంగయ్య,రామాచారి, బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, యెర్రప్ప. వినయ్ కుమార్, పద్దం శ్రీనివాస్, గుగులోత్. రమేష్, ఈర్ల. రాజేష్, రవి, శ్రీహరీ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాల సాధన కోసం యువతరం పోరాడాలి




*ములకలపల్లి, మే 7, ప్రజాజ్యోతి:*

అల్లూరి ఆశయాల సాధనలో యువతరం మతోన్మాద బీజేపీని గద్దె దింపాలని సిపిఐ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు షేక్ ఉమర్, కుంజా కృష్ణలు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గుట్టగూడెం గ్రామంలో వంక సురేష్ అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు 100 సంవత్సరాల వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితమే మన్యం వీరుడు అల్లూరి, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆదివాసీల హక్కుల కోసం దేశం కోసం పోరాడి ప్రాణాలను అర్పించారన్నారు. ఈనాడు దేశంలో ఆక్రమంగా దోచుకుంటున్నారని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల సొమ్మును గుజరాతీలు అయిన బడా పెట్టుబడిదారులైన అంబానీ ఆదానీల కార్పొరేట్ సంస్థలకు, ఇతర దేశాలకు మన దేశ సంపదను అప్పచెప్పుతున్నారని ఆరోపించారు. మతం పేరుతో ఆదివాసీలపై ఎస్సీ, ఎస్టీ మైనారిటీలపై దాడులు చేస్తున్నారని, దేశం కోసం యువతరం మరో స్వతంత్ర పోరాటానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి, అల్లూరి ఆశయాల సాధనలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు సవలం శేషుబాబు, దుబ్బ వెంకటేశ్వర్లు, సవ్వాల ఆదినారాయణ, దుబ్బా పూర్ణచంద్రరావు, కొర్రి సీతారాములు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

**- ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించిన కాంగ్రెస్ నాయకులు**

*జూలూరుపాడు, మే 7, ప్రజాజ్యోతి:*

జూలూరుపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఆర్ఆర్‌ను గెలిపించుకుందాం

**-సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి**



**జూలూరుపాడు, మే 7, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండల కేంద్రంలో వెంగన్న పాలెం ఎంపీటీసీ మధు సూదన్ రావు నివాస గృహం వద్ద మిత్రపక్షాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించుకుందాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ , వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు, సిపిఐ మండల కార్యదర్శి గుండేపిన్ని వెంకటేశ్వర్లు , సిపిఎం నియోజకవర్గ నాయకులు భుఖ్య వీరభద్రం, వేల్పుల నరసింహారావు పోతురాజు నాగరాజ్, లచ్చు నాయక్ ఉపాధ్యక్షులు ,నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, నున్న రంగారావు,దుదుకురి నరసింహారావు, మోదుగు రామకృష్ణ ,కంచర్ల సూరిబాబు, భూపతిరావు, భద్రాద్రి కొత్తగూడెం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, రామ్ శెట్టి నాగేశ్వరరావు, పనితీ వెంకటేశ్వర్లు, వంకడోత్ కిషన్, అనిల్, మిరియాల కిరణ్ కుమార్,ఎల్లంకి మధు , నాగుల్ మీరా,వ్యాస రోశయ్య ,కొండ వీరయ్య ,సామేలు రమేష్, కంపసటి నంసింహారావు, సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ వలమల చంద్రావు , గార్లపాటి వెంకటి ,గడిదేసి కాంతయ్య ,బొల్లి లక్ష్మయ్య , జల్లిక రాదయ్య , భారత్ ఈశ్వర్ ,భారత్ మధు,లకావత్ శ్రీను ,వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించండి



**మణుగూరు రూరల్, మే 7, ప్రజాజ్యోతి:**

బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడించాలని పిలుపునిస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో ఆవిష్కరించారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. 2014లో 65/- పెట్రోల్, 52/- డీజిల్, 410/- గా వున్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు 110/- డీజిల్ 100/-, గ్యాస్ 1100/- చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశారన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్స హిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూ ర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరె స్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలి పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు , మల్హార్ మడకం. సతీష్, మండల నాయకులు కోరం. బుచ్చి రాములు, రామన్న, యాకన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లిలో కలెక్టర్ విస్తృత పర్యటన

**-పలు పోలింగ్ బూతుల సందర్శన**

**ములకలపల్లి, మే 7, ప్రజాజ్యోతి:**



మండలంలో జిల్లా కలెక్టర్ ప్రియాంకా అల విస్తృతంగా పర్యటించి పలు చోట్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తొలుత సీతారాంపురం పంచాయితీ పాతూరు గ్రామ శివారు చెరువులో జరుతున్న ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి, కూలీలతో మాట్లాడారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడఉన్న వారిని కలసి గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెసుకున్నారు. ఆక్కడ నుంచి సుబ్బనపల్లి, జగన్నాధపురం, తదితర గ్రామాల లోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగ పర్చుకోవలని సూచించారు. అనంతరం పాత గంగారం పంచాయతీలోని వలస ఆదివాసీ గ్రామమైన వాగొడ్డు గుంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లగా వాటిని వెంటనే పరిష్కరించాలని, స్థానిక పంచాయితీ కార్యదర్శి ఇస్లావత్ సునిష్ కు సూచించారు. ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ డి ఆర్ డిఓ విద్యా చందన, వివిధ శాఖల అధికారాలు ఉన్నారు.



# ప్రచారంలో గేర్ మార్చని కారు

**-డీలా పడుతున్న క్యాడర్**

**-మండల అధ్యక్షుడి తీరుతో ప్రచారానికి దూరంగా సీనియర్లు**

**-పని చేయని మెచ్చా మంత్రం**




**ములకలపల్లి, మే 7, ప్రజాజ్యోతి:**

పార్లమెంటు ఎన్నికల వేళ మండల బీఆర్ఎస్ లో లుకలుకలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఓ పక్క ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ , బిజెపి లు దూసుకుపోతుంటే వర్గపోరులో బీఆర్ఎస్ చతికల పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఆ పార్టీ మండల అధ్యక్షుడు, ఇతర సీనియర్ నాయకుల మధ్య సఖ్యత లోపించింది. పార్టీ నిర్మాణ వ్యవహారాలు, ఇతర కార్యక్రమాలలో సీనియర్ల ప్రమేయం లేకుండా మండల అధ్యక్షుడు ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకుంటుండడంతో పలువురు సీనియర్ నాయకులు ఇప్పటికే తమ అసంతృప్తులను బహిరంగంగానే వెళ్లబుచ్చుతున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్థిక వ్యవహారాలలో మండల అధ్యక్షుడు వ్యవహరించిన తీరును నిరసిస్తూ పలువురు సీనియర్ నాయకులు ఇప్పటికే పార్టీని వీడారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన బూత్ కమిటీల నియమకాలతో సైతం మండల అధ్యక్షుడు ఏక పక్షంగా వ్యవహరించి, సీనియర్ల సలహాలను పరిగణలోకి తీసుకోకుండా తనకు నచ్చిన వారిని కమిటీ లోకి తీసుకున్నాడని, సీనియర్లు ఆరోపిస్తూ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఈ విషయం పసిగట్టిన నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం మండల పరిధిలోని జగన్నధపురంలో అసంతృప్తి వాదులను కుచ్చోబెట్టి నచ్చజెప్పే ప్రయత్నం చేసిన సఫలీకృతం కాలేదని తెలిసింది. మండల అధ్యక్షుడు తీరు మార్చుకొకపోతే తాము ఏ ఎన్నికలలో కూడా సహకరించేది లేదని సీనియర్లు భీష్మించుకుని కూర్చున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రచారానికి దూరంగా ఉండడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మండల బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి తయారైంది. అధిష్టానం దృష్టి సారించి మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులకు సమన్వయం కుదిరించకపోతే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఆ పార్టీకి మరింత గడ్డుపరిస్థితి ఎదుర్కొనే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన ప్రధాన కర్తవ్యం: మాలోత్ మంగీలాల్

**జూలూరుపాడు, మే 7, ప్రజాజ్యోతి**



జూలూరుపాడు మండలం భోజ్యా తండా పూల్లడు తండా గ్రామాలలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు వాంకుడోత్ కిషన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ హాజరై ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేసిన ఫలితమే అత్యధిక స్థానాలతో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తుందన్నారు. భారతదేశం ముఖ్యంగా శ్రమ జీవులతో, రైతులతో నిండినది రైతుల మేలుకోరే కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా ఋణమాఫీ ప్రకటించిందన్నారు. భవిష్యత్తులో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీని చేయడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని గెలిపించాలన్నరు. కాంగ్రెస్ పార్టీ అంటే మహిళా మేలు కోరేపార్టీ, పేదల అండ అని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పెట్టింది పేరు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్ , భానోత్ వెంకట్ రామ్ నాయక్, బానోత్ హనుమాన్ నాయక్, సిపిఎం పార్టీ నాయకులు లకావత్ శ్రీను సిపిఐ నాయకులు గుగులోత్ కిర్య , లకావత్ రమేష్, బానోత్ రమేష్ , కిషన్ , సోమోజీ, బానోత్ చక్రు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీ కన్వీనర్- కో కన్వీనర్ సమావేశంలో ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్, మే 7, ప్రజాజ్యోతి:**



బూర్గంపహాడ్ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్-కో కన్వీనర్ ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాపనిచేయాలన్నారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీలు అమలు చేశామన్నారు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**ఇల్లందు, మే 7, ప్రజాజ్యోతి:**

ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమా చార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికీ పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వా నించారు. బిఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగళ్ళ మాధవ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కౌన్సిలర్లు సయ్యద్ ఆజామ్, గిన్నారపు రజిత, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, మాజీ కౌన్సి లర్ పత్రే




స్వర్ణలత, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ ముదిరాజ్, బిఆర్ఎస్ ఇల్లందు నియో జకవర్గ ఎస్సీ సెల్ కమిటీ ఇంచార్జ్, బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజ కవర్గం సీనియర్ నాయకులు, తెలం గాణ ఉద్యమ కారులు, దళిత సంఘం జిల్లా నేత, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, పత్రె శ్రీనివాస్, నాయకులు నూకల మురళి కృష్ణ యాదవ్, పాలెపు ఆనంద్, ఆదూరి రవి మాదిగ, బుర్ర రమేష్, ఐలయ్య, బోశాల దుర్గారావు మాదిగ, బొల్లం సతీష్, సామంతుల అశోక్ లతో పాటు మరికొందరు చేరడం జరి గింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాల సాని లక్ష్మీనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ సంఘం సీనియర్ నేత మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వడి యాల చిట్టిబాబు, మడుగు సాంబ మూర్తి, భోళ్ల సూర్యం, ఎస్.కె. జానీ, చిల్ల శ్రీనివాసరావు, ఎల్. కృష్ణ, మును గునురి రమేష్ గౌడ్, దండ రామ చందర్ యాదవ్ పాల్గొన్నారు.

# తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష

**- బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి**
**- మాలోత్ కవితని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**జెడ్పీటీసీ శ్రీలత**

**బూర్గంపహాడ్, మే 7, ప్రజాజ్యోతి:**





మండలంలోని ముసలిమడుగు గ్రామపంచాయతీలో పినపాక మాజీ శాసన సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగం గా. బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామి రెడ్డి శ్రీలత డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం లో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా లాంటి అద్భుతమైన పథకాలు అందించి నట్లు పేర్కొన్నారు గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది అని ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ గెలవాలని ఆమె అన్నారు ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును తలతరా ను మార్చే ఎన్నిక ఎవరు మనకు మేలు చేశారో వాళ్ళని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉన్నదని తెలిపారు. మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష సాగునీళ్లు మెడికల్ కాలేజీలు నిరంతరం కరెంటు కేసీఆర్ కిట్టు ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి కాంగ్రెస్ వచ్చాక అవన్నీ అమలు కావడం లేదని ఆమె అన్నారు తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడేందుకు ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని గెలిపించుకోవాలని ఆమె కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగు నీరందుక కరెంటు కోతలతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు డిసెంబర్ 9న పంట రుణాలు రెండు లక్షల మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పింది అని ఆమె అన్నారు తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని ఆయన హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్సం వెంకన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాయంరాజు జి. నారాయణ బొద్దు కల సహదేవు కణితి అంజయ్య పుణెం వీరస్వామి నవీన్ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గౌరవించాలి





**జూలూరుపాడు, మే 7, ప్రజాజ్యోతి:**

జూలూరుపాడు మండల కేంద్రంలోని జెపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిలీవర్స్ చర్చిలో చిల్డ్రన్స్ రిట్రీట్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈనెల 6వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగాయి, రిట్రీట్ శిక్షణలో భాగంగా పిల్లలకు ఆధ్యాత్మిక అంశాలపై జిపిఆర్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు బ్రదర్ జేమ్స్ ఆటపాటల తో వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరైన నాయకులను పూలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మా నించారు, అనంతరం పిల్లలకు గిఫ్ట్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే జె పి ఆర్ ఎస్ ట్రస్ట్ ని స్థాపించి వివిధ సేవ కార్యక్రమా లు చేస్తూ నిరుపేదల ఆదరణ పొందుతున్న ఇడుపుల రాజును అభి నందించారు. ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. పిల్లలు తల్లిదండ్రులను గౌర వించాలని, దేవుని యందు భయభక్తులు కలిగి జీవించాలని, ఉన్నత విద్యను అభ్యసిస్తూ సమాజంలో మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వి ఎలీషా, మనోజ్, శాలెం రాజు, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, సాయిల కృష్ణయ్య, నున్న రంగారావు, మాచినేని సత్యం, పోతు రాజు నాగరాజు, గోలి సిల్వరాజు, మిరియాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పేదవాడి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- 6 గ్యారంటీల అమలుపై చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం**
**- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్**



**అశ్వారావుపేట, మే 7, ప్రజాజ్యోతి:**

యావత్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకు అనుగుణంగా 6 గ్యారెంటీల అమలపై చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇప్పటికే 5 గ్యారెంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పేరాయిగూడెం పంచాయతీలో ఉపాధిపనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారికి మజ్జిగ, నిమ్మరసం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి వారిలో భరోసా కల్పించిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి, సంక్షేమం వైపుగా వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురామ్ రెడ్డిని రాబోయే 13వ తేదీ జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, ఎంపీటీసీ మిండా హరిబాబు, నండ్రు రమేష్, కానూరు మోహన్ రావు, మేక అమర్నాథ్, తగరం ముత్తయ్య, స్టాలిన్, నాగరాజు, కాంతారావు, దివాకర్ పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సొంత గూటికి మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తాండ్ర నరసింహారావు





**భద్రాచలం, మే 7, ప్రజా జ్యోతి.**

గత నాలుగు నెలల క్రితం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో జాయిన్ అయిన మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర నరసింహారావు ఈ రోజు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండు వా కప్పుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకి ముందు జరిగిన కొన్ని రాజకీయ సమీక రాల నేపథ్యంలో గులాభి కండువా కప్పుకున్న తాండ్ర నరసింహారావు, ఆది నుండి బోగల శ్రీనివాసరెడ్డి కి సన్నిహితుడిగా మరియు బలరాం నాయక్ కి అనుచరుడు గా కొనసాగుతూ వచ్చారు. ఇటీవల తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నేపాథ్యంలో భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి అధికారం లో ఉన్న పార్టీ తోనే సాధ్యం అని భావించి పోరిక బలరాం నాయక్ చోరవతో మరల సొంత గూటికి చేరుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం ఉన్న నరసింహారావు చేరికతో మండలం లో పార్టీ మరింత భలోపేతం అవనున్నధని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# చెక్ బౌన్స్ కేసులో జైలు శిక్ష

**ఇల్లందు, మే 7, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని ఆమ్ బజార్ కు చెందిన కె. శివ నారాయణ పై చెక్ బౌన్స్ కేసులో మంగళవారం ఇల్లందు మెజిస్ట్రేట్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి తీర్పు ఇచ్చారు. 2016లో కె. శివ నారాయణ ఇల్లందుకు చెందిన కొలారియా ఓం ప్రకాష్ వద్ద నుంచి రూ. 4 లక్షలు అప్పుగా తీసుకోని చెక్ ఇవ్వడం జరిగింది. ఆ చెక్ బౌన్స్ కావడంతో ఫిర్యాదుదారుడైన కోలారియా ఓం ప్రకాష్ కోర్టును ఆశ్రయించగా నేరం రుజువైనందున కె. శివ నారాయణకు 6 నెలల జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా, రూ. 4లక్షల నష్టపరిహారాన్ని 3 నెలల్లో చెల్లించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు.